# యాచారం నూతన సిఐ ని సన్మానించిన బట్టు శ్రీనివాస్




ఇబ్రహీంపట్నం నవంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )

యాచారం పోలీస్ స్టేషన్ సిఐ గాంధీ నూతన బాధ్యతలు చేపట్టిన నరసింహారావును యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనువాస్ సిఐ ను మర్యాదపూర్వంగా కలిశారు. సీఐ నరసింహారావు కప్పి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు . యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా తమ వద్దకు వచ్చి కలవాలని సూచించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ వారికి అందరూ సహకరించాలని సూచించారు . నేరాలు రోడ్డు ప్రమాదం డ్రగ్స్ తదితర వాటిపై దృష్టి పెట్టి వాటిని మండలంలో పూర్తిస్థాయిలో అరికట్టాలని సిఐ ని శ్రీనివాస్ కోరారు .

# సత్యనారాయణ స్వామి వ్రతం పూజ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ యువనాయకులు వై. మురళీ కృష్ణ యాదవ్


## పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ నరేందర్, ప్రజాప్రతినిధులు



షాద్ నగర్,నవంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్) :

కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణం 18 వ వార్డు కౌన్సిలర్ ప్రేమలత యుగంధర్ గారు శ్రీనగర్ కాలనీ హానుమాన్ దేవాలయంలో ఏర్పాటుచేసిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం పూజ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనాయకులు వై. మురళీకృష్ణ యాదవ్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యుగంధర్ గారు నిర్వహించిన వ్రతం పూజ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చింటూ, బచ్చలి నరసింహా, ఆలోనిపల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు పిల్లి శేఖర్, చెట్ల నరసింహా, చిన్న యాదగిరి, నందిగామ శ్రీనివాస్, అంజయ్య, సందీప్ సింగ్, అశోక్ యాదవ్, గుడ్డు యాదవ్, శేషు, భూషం నరేష్, హనుమంతు, శీలం శ్రీకాంత్, నార్ల శ్రీనివాస్, సంజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 5000 రూపాయలు ఆర్థిక సాయం



కడ్తాల్ 22, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)

కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండా గ్రామ పంచాయతీకి చెందిన జర్పుల లక్ష్మణ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు తెల్లవారుజామున 4 గంటల సమయంలో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే లక్ష్మణ్ ఇంటికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం లక్ష్మణ్ భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ ఉప సర్పంచ్ శారదా పాండు మాజీ వార్డ్ సభ్యులు శ్రీను నాయక్ భీమన్ నాయక్ నాయకులు పాండు కిషన్ రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దొంతి అవియుక్త్ రెడ్డి కి స్వాగతం పలికిన యూత్ కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట ఆర్సీ,నవంబర్ 22



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు,యంగ్ అండ్ డైనమిక్ లీడర్ దొంతి అవియుక్త్ రెడ్డి ఉన్నత చదువుల నిమిత్తం అమెరికా వెళ్లి తిరిగి శుక్రవారం స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా హైదరాబాదులోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో ప్రముఖ వ్యాపారవేత్త నవీన్,నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్,రుద్రగూడెం మాజీ ఉపసర్పంచ్ బైకని శివకోటి,యూత్ కాంగ్రెస్ నాయకులు కదురు కార్తీక్ స్వాగతం పలికారు.

# హిందువుల మనోభావాలను దెబ్బతిస్తే ఊరుకోం

**-దుండగులను కఠినంగా శిక్షించాలి**

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



షాద్ నగర్,నవంబర్ 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్) :

జానంపేట లో గల వివేకానంద కాలనీ బస్వన్న దేవాలయం లో దుండగులు శివలింగాన్ని ధ్వంసం చేయడంపై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగింది.

**విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...**

తెలంగాణలో అనేక దేవాలయాల్లో విగ్రహాలను ధ్వంసం చేయడం దారుణమని అన్నారు మొన్న జరిగిన సంఘటన లో సికింద్రాబాద్, శంషాబాద్, బాల్ నగర్ లో విగ్రహాల ధ్వంసం పై రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. విగ్రహాలను ధ్వంసం చేసి హిందువుల మనోభావాలను దెబ్బ తీస్తే ఊరుకోమని హెచ్చరించారు. దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ ఘటన పై విష్ణువర్ధన్ రెడ్డి సిఐతో మాట్లాడగా అతి త్వరలో దుండగులను పట్టుకొని కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలపడం జరిగిందని అన్నారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మూలమఠం అమర్నాత్,చెట్ల వెంకటేష్, మోహన్ సింగ్,ఆకుల ప్రదీప్, రుమాండ్ల చంద్రశేఖర్, కమలాపురం రమేష్ రామాంజనేయులు, గుడాల రమేష్ తదితరులు ఉన్నారు.


# తుమ్మలపెల్లిలో ముమ్మరంగా సమగ్ర కుటుంబసర్వే



వంగూరు నవంబర్ 12 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)

వంగూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే తుమ్మలపల్లి గ్రామంలో దాదాపు 90% పూర్తయిందని అధికారులు తెలిపారు. తుమ్మలపల్లి గ్రామంలో ముగ్గురు ఎన్యుమనెటర్ 1 గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ప్రజల సహకారంతో 90%సర్వే పూర్తి చేయడం జరిగిందని మిగిలిన 10 శాతాన్ని కూడా తొందరలో పూర్తి చేస్తామని వివరించడం జరిగింది

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా వ్యాసరచన పోటీలు



వెల్దండ నవంబర్ 22( నీలగిరి ఎక్స్‌ప్రెస్)

వెల్దండ మండల కేంద్రంలో ఆర్ఎస్పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెల్దండ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన మండల బిఆర్ఎస్ యువ నాయకుడు పోలే అశోక్ దొబ్బల భాస్కర్ మాట్లాడుతూ 23 వ తేదీన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం వేడుకలు పురస్కరించుకొని వ్యాసర వ్యాసరచన పోటీలను ఫౌండేషన్ సభ్యులు నిర్వహించడం జరిగింది అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు నేడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేస్తారు అని అదేవిధంగా జన్మదిన సందర్భంగా కల్వకుర్తిలో లయన్స్ క్లబ్ దగ్గర రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది బిఆర్ఎస్ అభిమానులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అభిమానులు కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ టీచర్ స్వాతి పిటి రవీందర్ ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# కుత్బుల్లాపూర్‌లో బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ

కుత్బుల్లాపూర్, నవంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా సంస్థాగత ఎన్నికల ప్రక్రియ కార్యశాల కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి మరియు ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పర్యటన



కల్వకుర్తి , నవంబర్ 22(నీలగిరిఎక్స్‌ప్రెస్)

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పర్యటన రేపు జరగనుంది. మద్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చారగొండ మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. సాయంత్రం 4 గంటలకు మార్కెట్ యార్డులో మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభిస్తారు. ఆ తర్వాత సాయంత్రం 6 గంటలకు పుట్టపర్తి సాయిబాబా జయంతి వేడుకల్లో ప్రత్యేక అతిథిగా హాజరవుతారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కార్యాలయం కోరింది.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్



కడ్తాల్, నవంబర్ 22,(నీలగిరి ఎక్స్ ప్రెస్)

టోల్ ప్లాజా వద్ద ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన తుప్పరి రాజు, సిద్ది గారి మహేష్ ల, జ్ఞాపకంగా వారి స్నేహితులు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజు మహేష్ మంచి మిత్రులుగా ఉంటూ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఒకేసారి మరణించడం చాలా బాధాకరం. వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ధైర్యం అందించాలని వారు కోరారు. రాజు మహేష్ ఇద్దరు మంచి స్నేహితులని వారి స్నేహాన్ని గుర్తుగా ఈరోజు వారి స్నేహితులు ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి తమ స్నేహభావాన్ని చాటుకున్నారని తెలిపారు. స్నేహ విలువను మరొక్కసారి గుర్తు చేసుకున్న వారి స్నేహితులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి, మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య, రైతు సమితి అధ్యక్షులు నరసింహ, నాయకులు జాంగిర్, కృష్ణ, అంజి ,రాంచందర్ నాయక్, అశోక్, శ్రీను, రాజా, శ్రీకాంత్, శివ ,రాజశేఖర్ ,నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాయితి ఆశాదీప్ రెడ్డి ఆర్థిక సహాయం

చారకొండ, నవంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)



చారకొండ మండల పరిధిలో జూపల్లి గ్రామానికి చెందిన జోగు రాములమ్మ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి, రాములమ్మ కుటుంబానికి రూ. 5000 ఆర్థిక సాయం అందజేశారు. మాజీ సర్పంచ్ బాలేమియా రాములు యాదవ్ చెప్పిన వెంటనే ఆశాదీప్ రెడ్డి ఈ ఆర్థిక సహాయం అందించారు. రాములమ్మకు నివాళులర్పించి, రాములమ్మ కుటుంబానికి అండగా ఉంటామని బాలేమియా రాములు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండేటి నిరంజన్, కృష్ణయ్య, అంకిళ్ళ ప్రశాంత్, ఇరగల్ల కృష్ణయ్య, నిజాంబాద్ అంజయ్య, ఆరె కంటి రామస్వామి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం





-ఏఎంసీ చైర్మన్ గా యాట గీత
-వైస్ చైర్మన్ గా గూడూరు భాస్కర్ రెడ్డి

**ఆమనగల్లు, నవంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది .చైర్మన్ ,వైస్ చైర్మన్ తో కలుపుకొని మొత్తం 18 మంది సభ్యులతో నూతన కమిటీని ప్రభుత్వం నియమించింది వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడ్తాల్ మండల పరిధిలోని ముక్తమాదారం గ్రామానికి చెందిన యాట గీత వైస్ చైర్మన్గా కడ్తాల్ పట్టడానికి చెందిన గూడూరు భాస్కర్ రెడ్డి నియమితులయ్యారు .డైరెక్టర్లుగా ఆమనగల్ మండలం నుండి కండె. పాండురంగయ్య, పసుపుల శ్రీశైలం ,తాళ్ల రవీందర్ మాడుగుల మండలం నుండి రమేష్ గౌడ్, జంగయ్య ,యాదయ్య, సంపత్ తలకొండపల్లి మండలం నుండి అజీమ్ ,వెంకటరెడ్డి ,మిట్టపల్లి అంజయ్య ,శ్యాంసుందర్ రెడ్డి, కడ్తాల్ మండలం నుండి నరేష్ నాయక్ నియమితులయ్యారు .వీరితోపాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తలకొండపల్లి జిల్లా మానిటరింగ్ అధికారి ,ఆమనగల్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ,ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ డైరెక్టర్లుగా కొనసాగుతున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు .కొత్తగా ఎన్నికైన పాలకవర్గం 2 సంవత్సరాల పాటు పదవిలో కొనసాగనున్నారు అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# మాలల సింహగర్జన బహిరంగ సభను లక్షలాది మందితో విజయవంతం చేద్దాం

-మాలలపై విషం కక్కుతున్న వారికి బుద్ధి చెబుదాం
-జై బీం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మాచర్ల కృష్ణ



**వనపర్తి నవంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
డిసెంబర్ ఒకటిన చలో హైదరాబాద్ పేరుతో,మాలలు కదలి రావాలని మాచర్ల కృష్ణ పిలుపునిచ్చారు. మాలల సింహగర్జనకు భాగ్యనగరం దద్దరిల్లె దాకా మను వ్యవస్థను చీల్చి చెండాడిన భారత జాతి ముద్దుబిడ్డ భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో అగ్రవర్ణాలపై పోరాటం చేసిన మాల జాతి ముద్దుబిడ్డ భాగ్య వర్మ రెడ్డి స్ఫూర్తితో రా కదలిరా 1-12-2024 ఆదివారం రోజుహైదరాబాదులో పెరేడ్ గ్రౌండ్లో జరుగుతున్న మాలల సింహగర్జనసభను జయప్రదం చేయండి జై భీమ్ స్వచ్ఛంద సేవ సంస్థ వనపర్తి అధ్యక్షులు మోజర్ల కృష్ణ,డిసెంబర్ ఒకటవ తేదీన జరుగు హైదరాబాద్ మాల సింహ గర్జనకు భారీ సంఖ్యలో మాల జాతిని జాగృతం చేసి మీటింగుకు తీసుకురావాలని మోజర్ల కృష్ణ అన్నారు. సంస్థ సభ్యులు ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో హైదరాబాదుకు తమ సొంత ఖర్చులతో రావాలని పిలుపునిచ్చారు మరియు సమస్త సభ్యులు ప్రతి ఒక్కరు తమ వంతు విధిగా గ్రామంలోని మాల కమ్యూనిటీ సోదరులను చైతన్యపరిచి హైదరాబాద్ మాలల సింహగర్జనకు పెద్ద ఎత్తున తరలించాలని కోరారు ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి చెన్నకేశవులు సీనియర్ సభ్యులు పావనం చంద్రశేఖర్ కే నిరంజన్ బండారు శీను సభ్యులు జట్టి వెంకటస్వామి ఎం ఆంజనేయులు ఆనంద్ నాగన్న ఆనంద్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి

-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి నవంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమై భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురాభి ఆదేశించారు. శుక్రవారం పెద్దమందడి మండలంలోని వెల్టురులోని జ్యోతిరావుల్ పులే రెసిడెన్షియల్ పాఠశాల, కొత్తకోట మండలంలోని అమడబాకుల జూనియర్ కళాశాల వసతి గృహాన్ని కలక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యత, వాటి గడువు తేది పరిశీలించడంతో పాటు స్టాక్ రిజిస్టరును పరిశీలించారు. ఆహార పదార్థాలు వచ్చినప్పుడు అవి ఎన్ని వచ్చాయి, వాటి నాణ్యత ఎలా ఉంది అనేది విద్యార్థుల కమిటీ ద్వారా పరిశీలన జరిపి రిజిస్టరులో వారి సంతకం తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరస్వతి. ఆర్ ఐ గణేష్. పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చుకల మీద బ్రహ్మాస్త్రమా?

-మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి నవంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్య అనేది పిచ్చుకల మీద బ్రహ్మాస్త్రం లాగా ఉందని శుక్రవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో అన్నారు.
పశువుల దవాఖానా పేరుతో ఇంటికిదారిలేకుండా గోడకట్టడంతో సీఎం సొంతూరు వంగూరు మండలంకొండారెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకున్న ఘటనను ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సీఎం రేవంత్ సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్యకు ప్రభుత్వం, రేవంత్ కుటుంబం బాధ్యత వహించాలి గోటితో పోయే సమస్యలను గొడ్డలిదాకా తెస్తున్నారు జీవిత చరమాంకంలో ఉన్న సాయిరెడ్డి ఇంటికి దారిలేకుండా గోడకట్టి ఏం సాధించారు ? సాయిరెడ్డి ఆత్మహత్యకు కారకులైన వారందరి మీదా చర్యలు తీసుకోవాలి కాంగ్రెస్ పాలనలో మనుషుల ప్రాణాలకు, వారి ఆకాంక్షలకు విలువ లేకుండా పోయింది పశువుల దవాఖానా పేరుతో ఇంటికిదారిలేకుండా గోడకట్టడంతో సీఎం సొంతూరు వంగూరు మండలం,కొండారెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకున్న ఘటనను ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.


# ర్యాగింగ్ చేస్తే క్రిమినల్ కేసులు





**కుత్బుల్లాపూర్ నవంబర్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ర్యాగింగ్‌తో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే కఠినమైన శిక్షలు ఉంటాయని బాలానగర్ ఏసీపీ హనుమంత్ రావు స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్ నిరోధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ హనుమంత్ రావు మాట్లాడుతూ, “ర్యాగింగ్ చట్ట రీత్యా నేరం. ర్యాగింగ్‌లో పాల్గొనే విద్యార్థులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటాం” అని హెచ్చరించారు. అదేవిధంగా, ర్యాగింగ్ తాలూకు నైతిక మరియు చట్టపరమైన ప్రభావాలపై విద్యార్థులకు వివరించి, మంచి విలువలను అలవరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొని, ర్యాగింగ్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సిఐ కనకయ్య , ఎస్ఐలు నాయుడు,హరీష్,సత్యనారాయణ,డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, డైరెక్టర్ గోవిందా రెడ్డి,డైరెక్టర్ వెంకట్ రెడ్డి, డైరెక్టర్ రామకృష్ణ, డైరెక్టర్ రమేష్ బాబు మరియు కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా విద్యాధికారిగా రమేష్ కుమార్ నియామకం



**నాగర్ కర్నూల్, నవంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లాలో విద్యాధికారిగా రమేష్ కుమార్ నియమిస్తూ ఉన్నతాధికారులు శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన గోవిందరాజులను నారాయణపేటకు బదిలీ చేశారు. గోవిందరాజులు 2019 ఫిబ్రవరి 6 నుండి నాగర్ కర్నూల్ జిల్లా డిఈఓ కొనసాగుతూ, ఇప్పుడు నారాయణపేటకు బదిలీ అయ్యారు. అదనంగా గద్వాల బాధ్యతలు కూడా నిర్వహించనున్నారు.

# కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం

చైర్మన్ గా మనీలా సంజీవ్ కుమార్
వైస్ చైర్మన్ గా దేశినేని పండిత్ రావు



**కల్వకుర్తి ,నవంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇతరులు జారీ చేసింది మొత్తం 18 మందితో కూడిన పాలకవర్గాన్ని ప్రభుత్వం ప్రకటించింది .కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా మనీలా సంజీవ్ కుమార్ ,వైస్ చైర్మన్ గా పండితరావు ,డైరెక్టర్లుగా నారాయణ ,కొండల్ ,భీమ్లా, రమాకాంత్ రెడ్డి ,కృష్ణయ్య ,రాజశేఖర్ ,ముస్తఫా ,యాదయ్య, హన్సుద్దిన్, రామకృష్ణారెడ్డి ,శ్రీనివాసులు ,రాంరెడ్డి ,
నియమితులయ్యారు.

